
ANANDAVAHINI
ఆనందవాహిని
ఆనందవాహిని
"ఆనందవాహిని" ఆఫీసు,
244, టంకశాల వీధి,
మదరాసు.

# విషయానుక్రమణిక.


| | | | |
|---|---|---|---|
| స్వవిషయము పత్రికారంభము | ... | పుట | 1 |
| ప్రార్థన | ... | ... | 4 |
| ఆరువందల జీతగాడి అవస్థ | ... | ... | 5 |
| వరాన్వేషణ వైభవము | ... | ... | 8 |
| హాస్యలహరి | ... | ... | 1 |
| అవ్వ నాకరు | ... | ... | 2 |
| బాల శిక్ష | ... | ... | 2 |
| పిట్టతగవు పిట్టతగవు పిల్లి తీర్చింది | ... | ... | 2 |
| మాయానందం | ... | ... | 2 |
| వచ్చేసింది | ... | ... | 3 |
| స్వాగతమౌతుంది శారదాబిల్లు | ... | ... | 3 |
| శారదయ్యగారి మేరేజిబిల్లు | ... | ... | 3 |
| వర్తమానములు :— | | | |
| నెల్లూరి సభ | ... | ... | |
| కీర్తన | ... | ... | |
| గజ్రశద్ధు | ... | ... | |



వెలువడినది ! వెలు

1000 చేతిపనుల

రహస్యములుగల ఉత్కృష్టమైన గ్రంథము వెలువడినది !!!

## చేతిపనులవిధానము.

ఇదివర కిట్టిగ్రంథ మాంధ్రమున వెలువడలేదు. దీని సహాయమున ప్ర
సులభముగ నెల 1-కి 100 రూపాయలు మొదలు 500 వరకు సంపాదిం
పీలుగలదు. ఇందు హేరాయిల్సు అనేకరకములు తయారు చేయువిధమును,
ములగు బాణాసంచాలు, సిరాలు, సబ్బుబిళ్లలు, ఒయిన్, బీర్, బ్రాండి :
ఇంగ్లీషు మద్యములు, కృత్రిమపు వెండి, బంగారు, ఇత్తడి, రాగి, మున్నగు
సువాసన ద్రవ్యములు తలనూనెలు, అశ్వవైద్యము, సిమెంట్ చేయుపద్ధతి, అద్ద
లకు గిల్టుచేయుట, మరకలను పోగొట్టుట, పాలమణులు, పచ్చమణులు, వజ్రం
ము, గోమేధికం, పుష్యరాగం, ముత్యము, తేలుకాటు, పాముకాటు, కల
సుఖభేది మాత్రలు, వార్నిషులు, వర్ణములు, అద్దమును శుద్ధిచేయుట, సకల
ములు, వ్యవసాయ విషయములు, పాలీషులు, ఇట్టివి సుమారు 1000
లేసుండ చేతిపనుల విధానము లిందుగలవు. ప్రతివారు సులభముగ
కొనుటకు వీలగునటుల సులభశైలితో వ్రాయబడి ప్రచురింప బడియు
మును పోగొట్టుకొనక వెంటనే వ్రాసి తెప్పించుకొనుడు. కొలది ప్రతు

వెల

వలయువారు :—వాసన్ బుక్ డిపో, 244, టంకశాల వీధి, చె

# అభినవ సరస్వతి


| సంపుటము ౨౧ | జానపాడు<br>శుక్ల సం॥ మార్గశిరమాసము | సంచిక |
|---|---|---|


## శారదా బిల్లు

ఈ నెల 22 తేదీన మదరాసు రాజధానిగజెట్‌లో ప్రకటింపబడెను.

## 1929-19 వ చట్టము

బాల్య వివాహములను జరుపకుండ నిరోధించునట్టి, చట్టము
బాల్యవివాహములను జరుపకుండ నిరోధించుట అవసర
మగుటచే, యీ రీతిగా చట్టము చేయబడెను

సంగ్రహ శీర్షిక

(1) 1928 బాల్యవివాహ నిరోధక చట్టమని యీచట్టమును పిలువవచ్చును.

వ్యాప్తి

(2) ఇది బ్రిటిషు యిండియాకంతకును బ్రిటిషు బెలుచిస్తానుకును, సాంతాలు పరగణాలకునుగూడ వర్తించును.

ప్రారంభము

(3) 1930 ఏప్రిలు నెల మొదటి తేదీ నిది అమలులోనికి వచ్చును.

నిర్వచనము

(4) ఈ చట్టములో విషయములోగాని సందర్భములోగాని అసంగతమైనదేదైన నుండినతప్ప

(ఎ) "బిడ్డ" అనగా పురుషుడైనచో 18 ఏండ్లలోపు వయసు గలవాడును స్త్రీయైన 14 ఏండ్లలోపు వయసు గలది అని అర్థము.

(బి) "బాల్యవివాహము" అనగా పెండ్లి చేసుకొనుటకు సమ్మతించిన పురుషులిద్దరిలోను యెవరో యొకరు బిడ్డ అని అర్థము.

(సి) పెండ్లిచేసుకొనుటకు "సమ్మతించినవ్యక్తి" అనగా దాని ప్రకారము యే స్త్రీకిని యే పురుషునకును వివాహము జరిగినదో వారిద్దరిలో నొకరని యర్థము.

(డి) "మైనరు" అనగా 18 ఏండ్లలోపు వయసుగల స్త్రీగాని పురుషుడుగాని అని అర్థము.

బిడ్డయగు నొక స్త్రీని యిరువదియొక్క యేండ్లకులోపు వయసు
గల పురుషుడు పెండ్లియాడినచో వానికి శిక్ష.

3. ఒకవ్యక్తి పురుషుడై యుండియు 18యేండ్లకు పైబడినట్టియు 21 యేండ్లకు మించనట్టియు వయసుగలవాడై యుండియుబిడ్డయగు స్త్రీని పెండ్లిచేసుకొనినచో 1,000 రూపాయలవరకు జుల్మానాశిక్ష విధింపబడుట కర్హుడగును.

21 ఏండ్లకు మించినవయసుగల పురుషుడు బిడ్డయగు స్త్రీని
పెండ్లియాడినచో వానికి శిక్ష

4. 21 ఏండ్లకుమించిన వయసుగల పురుషుడై యుండినవాడు బిడ్డయగు స్త్రీని పెండ్లియాడినచో నెలరోజులవరకును విడిఖైదు శిక్షను లేక 1,000 రూపాయలవరకునుజుల్మానా శిక్షయును లేక రెండు శిక్షలునుగూడ విధింపబడుట కర్హుడగును.

బాల్యవివాహములు జరిపినందులకు శిక్ష

5. బాల్యవివాహమును జరుపుట, పరిశీలించుట, యాజమాన్యమును వహించుట మున్నగుపనులను చేసినవారు ఆవివాహము బాల్యవివాహముకాదని నమ్ముటకవకాశము గలదని రుజువు చేసినయెడల తప్ప నెల రోజులవరకు విడిఖైదు శిక్షయును లేక 1,000 రూపాయలవరకును జుల్మానాశిక్షయును లేక యీరెండు శిక్షలనుగూడ వేయబడుట కర్హులగుదురు.

బాల్యవివాహముతో సంబంధముగల తండ్రికి లేక తల్లికి
లేక సంరక్షకునకు శిక్ష

6. (1) ఒక మైనరు బాల్యవివాహము చేసికొనినచో ఆమైనరువిషయమున బాధ్యతగల తండ్రియైనను లేక తల్లియైనను లేక సంరక్షకుడైనను లేక మరియొకడైనను ఆబాధ్యత న్యాయసమ్మతమైనను కాకపోయినను ఆవివాహము జరుగుటకు సంబంధించిన యేపనినైన జేసినను, లేక ఆవివాహము జరుగుటకు సమ్మతించినను, లేక అశ్రద్ధవల్ల ఆవివాహము జరుగకుండ నిరోధింపకపోయినను, నెలరోజుల

వరకు విడిఖైదు శిక్షయును లేక 1000 రూపాయలవరకు జుల్మానా శిక్షయును లేక యీ రెండు శిక్షలునుగూడ విధింపబడుట కర్హుడగును.

స్త్రీయైనచో ఆమెకు శిక్షమాత్రము వేయగూడదు.

(2) ఈ సెక్షను ప్రయోజనమునకును సంబంధించినంత వరకు ఒక మైనరు బాల్యవివాహము చేసుకొనినచో ఆమైనరు విషయమున బాధ్యతగల వ్యక్తి అన్యథా ఋజువుచేసినయెడల తప్ప లేనిచో ఆవ్యక్తి అశ్రద్ధవలన ఆ వివాహము జరుగకుండ నిరోధింపలేదనియే భావింపబడును.

3 శెక్షనుక్రింద నేరము చేసినవారికి కారాగృహవాసశిక్ష వేయుగూడదు.

7. 1897 జనరలు క్లాజెసు ఆక్టు (10-1897) 25 వసెక్షను లోను యుండియనుపినలుకోడు (45-1860) 64 వసెక్షనులోను ఎటులనుండినను గూడ 8 వసెక్షను ప్రకారము ఒక దోషికి ఒక న్యాయస్థానాధికారి శిక్ష విధింప నున్నపుడు ఆదోషికి విధింపబడిన జుల్మానా మొత్తమును ఆదోషి చెల్లింపనిచో అతడు ఎన్ని రోజులవరకైన గాని కారాగృహవాస శిక్ష ననుభవింపవలెనని ఆజ్ఞాపించుటకు ఆన్యాయాధికారికి అధికారము లేదు.

ఈ చట్టముక్రింద జూరిస్‌డిక్షను

8. 1898 క్రిమినలు ప్రొసీజరు కోడు (5-1898) 190 సెక్షను లోయెటులున్నను యీ చట్టము క్రింద జరిగెడు నేరములను గూర్చి దాఖలు పుచ్చుకొనుటకు విచారించుటకు ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుకును డిస్ట్రిక్టు మేజస్ట్రీటుకును తప్ప యితరులకు అధికారము లేదు.

నేరములను దఖలు పుచ్చుకొనవలసిన పద్ధతి.

9 ఏ వివాహములో నేరము జరిగినట్టు యెంచబడునో ఆ వివాహము జరిగిన సంవత్సరములోగా ఫిర్యాదు దాఖలైనయెడల తప్ప యే న్యాయస్థానాధికారియును యీ యాక్టుకు సంబంధించిన కేసులలో దఖలు పుచ్చుకొనగూడదు.

ఈచట్టముక్రింద జరిగిన నేరములను గూర్చి ప్రారంభవిచారణ

10. ఈ చట్టము క్రింద ఒక నేరములో దఖలు పుచ్చుకొనిన న్యాయస్థానాధిపతి 1898 క్రిమినలు ప్రొసీజరు కోడు (5_1898) 230వ సెక్షను ప్రకారము స్వయముగా ప్రారంభవిచారణ చేయవలెను. లేదా అట్టి విచారణ చేయుటకొరకు ఫస్టుక్లాసు మేజస్ట్రీటు నియమించవలెను.

ఫిర్యాదీవద్దనుండి ధరావతు పుచ్చుకొనుట కధికారము

11. (1) ఫిర్యాదీని పరీక్ష చేసినపిమ్మటను ముద్దాయి హాజరగునట్లు నిర్బంధించుటకు సమ్మనులను పంపులోపలను ఫిర్యాదీ ధరావతు కట్టనవసరము లేదని న్యాయస్థానాధికారి తప్ప తలచినయెడల అట్లుల నతడు తలచినచో అందులకుగల కారణములను న్యాయస్థానాధికారి స్పష్టముగా వ్రాయవలెను. 1898 క్రిమినలు ప్రొసీజరుకోడ్ (5_1898) 250 సెక్షను ప్రకారము ఫీర్యాదీ ముద్దాయికి నష్టపరిహారము నియ్యవలెనని న్యాయస్థానాధిపతి ఆజ్ఞాపించవలసిన అవసరము విచారణానంతరము కలుగవచ్చును గాన అందులకుహామీగా 100 రూపాయిలకు మించని మొత్తమునకు ఫిర్యాదీ యొకడేగాని లేక జామీనుదారులలో గూడగాని పూచీకత్తును వ్రాసి యియ్యవలెనని ఆజ్ఞాపించవలెను. న్యాయస్థానాధికారి అందుల కేర్పరచిన యుచితమగు గడువులలోపల ఫిర్యాదీ అట్టి ధరావతులు యియ్యనిచో ఆఫిర్యాదును కొట్టివేయవలెను.

2. ఈ సెక్షను ప్రకారము పుచ్చుకొనబడిన పూచీకత్తు 1898 క్రిమినలు ప్రొసీజరు కోడు (5_1898) క్రింద పుచ్చుకొనబడిన పూచీకత్తుగానే భావింపబడవలెనుగాన ఆకోడు 42 వ ప్రకరణము ఆరీతిగా దీనికిగూడ వర్తింపవలెను.

24_10_'29

ఎల్. గ్రాహాము,

ఇండియా ప్రభుత్వ కార్యదర్శి.

# దేశారిష్టము.

గీ॥ ధర్మ మడుగంటు సత్యంబు తరలిపోవు మతవిచక్షణ లంతమౌ;-మతులు విఱుగు
సతులు పతులను దూషింత్రు;-చావుకలుగు విషయసుఖ మబ్బ శారదా-బిల్లువలన.

గీ॥ వేదముల్ జీవకళలతో వెలయుచున్న స్మృతు లసత్యవచనముల్ వచింపకున్న
దైవ మొకడుండె ననుటలోఁ దథ్యమున్న శారదాబిల్లు యమపురిఁ జేరఁగాక.

— o —

# శారదాశాసన ఫలితములు.

సీ॥ ప్రాజ్ఞులౌ లోకానుభవశూన్యులేగాని
కన్యలీరేడేండ్లు గడచినంత
సతులౌ ప్రియాన్వేషసక్తచిత్తలెగాని
కన్యలీరేడేండ్లు గడచినంత
సనయులౌ స్మరతప్తచపలాత్మలేగాని
కన్యలీరేడేండ్లు గడచినంత
అర్హులౌ శాస్త్రదూష్యవృషలులేగాని
కన్యలీరేడేండ్లు గడచినంత.

గీ॥ స్త్రీలు స్వయముగాఁ బతుల వరింతురేని బాహ్యవేషములకుఁజిక్కి బాధపడెదు
వారలై చెడుదురేగాని బాలికావివాహమునఁబోలె సుపతులఁ బడయఁగలరె?

సీ॥ బాల్యవివాహాలు పనికిరావనియంట
వృద్ధావివాహాలవృద్ధికొఱకె
బాలరండలసంఖ్య పలుచనయ్యగునంట
యవివాహితలయతివ్యాప్తికొఱకె
బాల్యసంతానముల్ ప్రాప్తింపవనియంట
ముదిమికాన్పులముప్పులొదవుకొఱకె
జననీజనకు లాత్మజాద్రోహు లనియంట
స్వాత్మవంచకలు స్త్రీ లగుటకొఱకె.

గీ॥ అకట! సంఘసంస్కారనామకుల కెల్ల సమ్మతంబైన శారదాశాసనమున
స్త్రీలు పురుషులు నేకమై తిరిగిమతులు చెఱుచుకొనుటె కాకందున సేమమగునె?

# సంఘసంస్కారులు—రిఫార్మరులు

—— ० ——

సీ॥ వేదమేతప్పు యామోదింప మింక ధర్మ
శాస్త్రివాక్యము లంచుఁ జాటువారు
ఉబ్బతద్దిన మొగంబ్రదొబ్బి ధర్మములెల్ల
పత్రికలఁ జెడఁ బరచువారు
గోవులు గోడిగల్ గొఱ్ఱెలుఁ బఱ్ఱెలు
కుక్కలుఁ సమమంచుఁ గూయువారు
స్వారాజ్యమును మేము సాధింతు మనిచెప్పి
యున్నరాజ్యం బూడ్చుకొన్నవారు
కన్యలచే సంతు గనిపించి యామీఁదఁ
బెండ్లి సేయఁగఁ జూచుపెద్దవారు
ముండమోపుల మొగంబున నున్న తెలిబూది
తొలఁగించి కుంకుమం బలదువారు
మాంసంబుచే వోట్ల నాసక్తిఁగొని ధర్మ
నిర్మూలనమునకై నెగడువారు
సంఘసంస్కారప్రసక్తిచే దేశంబు
పాడొనర్చి మదంబు పడయువారు
ఒక్కకు నమ్మకు నత్తకు నాలికి
భేదమేమి యటంచుఁ బ్రేలువారు
యేన కేనాప్యుపాయేన పేర్వచ్చిన
నంతె చాలు నటంచు నడరువారు.

తే॥ ఈరిఫార్మరులొనరించుకృత్యములను గ్రమముగాఁ జెప్పఁదలఁచినగ్రంథ మొక్క-
డగును గావున నింతతో నలరుఁడయ్యె పాదములు సీసమున కిడ్డె పదియుఁ నయ్యె.

# భారతీయోద్బోధక జాతీయగీతము.

(మిశ్రభాషాసంకలితము - భావకవిత్వోపేతము)

మాకొద్దు భారతస్వరాజ్యం-అయ్యో మనకొద్దు భారతస్వరాజ్యం
ఈ చల్లని బ్రిటిషుప్రభుత్వ మెల్లకాల మేలవలె ॥మాకొద్దు॥

౧ శారదాబిల్లువలన చెడిపోయె పెండ్లిరీతి
గౌరుగారి బిల్లువలన గర్భాధానం సంకరమాయె ॥ మా ॥

౨ సాంఘికస్వరాజ్యమెల్ల సర్కారువారిచేత బెట్టి
పొలిటికల్ స్వరాజ్య మీ బోడిగుండు లేలగలవా ॥ మా ॥

౩ వివిధమైన కక్షులచే పెరిగిపోయె కోర్టులు
విదేశీయులు దండెత్త వీరిచేత మనకేమవును ॥ మా॥

౪ మాలమాదిగవారికి మహమ్మదీయ మతస్థులకును
ప్రత్యేక స్కూళ్ళుబెట్టి పాలింపుచుండిరి దొరలు ॥ మా ॥

౫ మాలమాదిగెల దెచ్చి మాగుళ్ళలో దూర్చి
వారికి మాకు లడాయిబెట్టి వంత కలుగజేయసాగిరి ॥ మా ॥

౬ మాలమాదిగెలయందు మరి వీరికి దయయుంటె
ప్రత్యేకగుళ్ళుగట్టి భక్తిపరుల జేయరాదా ॥ మా ॥

౭ పొలిటికల్ కష్టములు బోదోల మావోట్లుగోని
సాంఘికములో వానిదూర్చి చావగొట్టిరి మమ్ము ॥ మా ॥

౮ స్వరాజ్యపార్టీ చైర్మెన్లు స్వరాజ్యపార్టి కౌన్సిలర్లు
విదేశలారీలు దేగ వీరిమనసులెట్లులొప్పె ॥ మా ॥

౯ పిక్కింగు రోలింగు బీదకూలీలు జేయ
వారినోట మట్టిగొట్టి స్టీం రోలర్ల దెచ్చిరి ॥ మా ॥

౧౦ ఎడ్డు దున్నపోతుబండ్లు మున్సిపల్ చెత్త (పెంట) తీసివేయ
అమెరికా లారీలు దెచ్చి అణగద్రొక్కిరి మమ్ము ॥ మా ॥

౧౧ మొకెవరు తీసివేసిన లోకల్ఫండు టోలుగేట్లు
మళ్ళి ఓపెన్ చేసి మాదుంప దెంచారు ॥ మా ॥

౧౨ యిరిగేషన్ బిల్లువలన యెన్నో కష్టములు గలవు
వాని నాప చేతగాదు వారకాంతల బిల్లుదప్ప ॥ మా ॥

౧౩ రెట్టితీర్వాల శాసనంబు మట్టుపెట్ట మాకొంపలు
వానినాప చేతగాదా డైవోర్స్ బిల్లుదప్ప ॥ మా ॥
౧౪ అగ్రహారాల్ మాన్యాలు అందరమ్ము కొనుచుండ
దేవాదాయం బిల్లుబెట్టి త్రెంపిరి అర్చకుల త్రాడు ॥ మా ॥
౧౫ పంచదారజేయు ఫ్యాక్టరి బందరులో పాడాయె
తాడేపల్లి బట్టలమిల్లు దానివలెనె చెడనున్నది ॥ మా ॥
౧౬ కర్నాటిక్ పేపరుమిల్లు కొనయూపిరితోడనుండే
దుర్గా కళాశాల దుంపద్రెంచె ప్రజలసొమ్ము ॥ మా ॥
౧౭ కృష్ణజిల్లాబోర్డు పదవికి బ్రాహ్మణులు బ్రాహ్మణేతరులు
గుంటూరు జిల్లాబోర్డుపదవికి నాయుడు చౌదర్లపోరు ॥ మా ॥
౧౮ బాపట్ల రేపల్లె గుడివాడ తెనాలి
చౌదర్లు చౌదర్లు తగవులాడుకొనసాగిరి ॥ మా ॥
౧౯ ఇంగ్లండు కత్తులపోరు కాకులపోరు కలసితిందురు
ఇండియా పార్టీలపోరు కుక్కలు జింపిన విస్తరాయె ॥ మా ॥
౨౦ సంఘసంస్కారాదులు గూడి శారదాబిల్లొకటిబెట్టి
పూర్వాచార పరాయణుల పూన్కితో నణగద్రొక్కిరి ॥మా॥
౨౧ గారుగారు గర్భాధానం డైవోర్స్ బిల్లు బెట్టి
భార్యాభర్తల శాశ్వతబంధం పాడుజేయదలచెగద ॥ మా ॥
౨౨ ప్రభుత్వంవారు తీసివేసిన సారాకల్లు దుకాణములవద్ద
ప్రచారంచేయపిల్చిన రారు ఫిర్కాజిల్లాకాంగ్రెసువాదులు ॥మా
౨౩ జూన్ నెలలో నీరిచ్చి జనేవరు నెలలో పన్నడిగి
న్యాయప్రభుత్వ విధిని నెగడుచుండిరి దొరలు ॥ మా ॥
౨౪ గవర్నమెంటువారితప్పు కాసంతయైన జూపుడి
సెల్ఫుగవర్నమెంటువలన చెడ్డకష్టము లొందుచుంటిమి ॥మా॥
౨౫ సైమన్ గారి సంస్కరణలలో శాసనాధికారమునకు
పూర్వాచార పరాయణుల పూన్కితోడ నిలబెట్టుడి ॥ మా ॥
౨౬ మాడ్డొనాల్డు గూర్చునట్టి రౌండుటేబిల్ సమావేశములో
పొందుగ మాఫీరాధిపతుల బోధవినుట జరుగనిదె ॥ మా ॥
౨౭ మండ చిన్న వెంకయాఖ్య మనుజుడీగీతంబు వ్రాసె
**దండి నాయకు లందరు గూడి తగవిచారించుడీసమస్యను॥మా॥**

# శారదా స్మృతి

"హిందూమత పరీక్ష"

మహాశయులారా! ఆర్యమత ధర్మాభిమానులారా,

నేటికి మీ మతధర్మాభిమానమునకు పరీక్షాసమయ మేతెంచినది. పూర్వము "త్రాటికాయతిందువా, తలగొట్టుపడుదువా", యను సామెత యుండెడిది. "ఇపుడు గరళభక్షణముం జేతువా, కారాగారస్థ శిక్షణమునొందుదువా" యని యుదయించినది. బుద్ధిపూర్వకముగ వోటింగు ఆఫీసులకువెళ్ళి వెనుకముందు లాలోచింపక, వ్యక్తితత్త్వముల విమర్శింపక "దున్న యీనినదన్న దూడను కట్టుమన్న" వానివలె పన్నులు మొదలగువాటిలో నున్న దుర్భరావస్థం బాపెదరను వెర్రి విశ్వాసముతో వారి కపటనాటక ప్రదర్శనమున మోహము జెంది తమకుత్తుకలను నుత్తరించెడు వోట్లనెడి సూరకత్తులను వోటింగుపెట్టెలలో నర్పించి తమకు వధ్యస్థానములగు శాసనసభాభవనములకు స్వహింసకుల బంపినదానికి ఫలమిప్పుడు ప్రాప్తించినదికదా! "ప్రారబ్ధకర్మణాం భోగాదేవ క్షయ" అనునట్లు యెవరుచేసిన కర్మలకు వారే ఫలమనుభవింపక మరియొకరనుభవింతురా – కాబట్టి (సహసా విదధీత న క్రియాం) అను నీతిందోసిపుచ్చి యనాలోచితముగా–బ్రవర్తించి ఛాందసత్వపు బిరుదమును సార్థకపరచుకొనిన మనమిపు డద్దాని ఫలమనుభవింపవలసి వచ్చినది. పంచతంత్రి పరిశీలనమైననూ లేని మనమిపుడు వాపోయిన నేమిప్రయోజనము. సృష్ట్యాదినుండియు గడుశాఖోపశాఖలతో బెరిగి భారతవర్షమునంతను వ్యాపించిన హిందూమత మహాకల్పవృక్షమునందు వార్థకవశంబున నేర్పడిన జిన్నికోటరముం గనుపెట్టి కలిపురుషుడైదువేలవత్సరములకు బూర్వముననే యందు సంఘసంస్కరణ విషవృక్ష బీజమును నాటియుంచెను. అయ్యది క్రమముగ నంకురించి పెరుగుట కారంభమై మ్రానుగట్టి యనేక శాఖ

లతో బెరిగినది. రానురానిప్పటి కది పుష్పించి ఫలించినది. కాని యనంత శాఖలతో దేశమునంత నావరించియున్న యాకల్పవృక్షమునే మనవారు చూచుకొని యానందించినారు. కాని యందలి కోటరమున బయలుదేరిన యీముషిణిచెట్టును పెకలించుట కేరునుయత్నించరైరి. ఇయ్యది క్రమముగ దన విషవాయువుల వ్యాపింపజేసి దేశము నందలి జనులను మోహింపజేయుచు నిప్పటికి ఫలితావస్థకువచ్చి యా కల్పవృక్షమును నిర్మూలింపజేయుస్థితికి వచ్చినది. ఇపుడు కొందరు కనుగొనిరి, ఇప్పటికిగూడ దీనింగనుంగొననివారును గలరు. ఇట్టిస్థితిలో గోళ్ళకుబోవు కాలముగడచుటయేగాక గొడ్డళ్ళకుగూడ బోవునా లేదా యను విషమస్థితి చేకూరినది. ఇప్పుడైనను సకలఫలాకరమగు హిందూమత కల్పవృక్షము నాధారపరచుకొన నిచ్ఛగించు ప్రతిభారతీయుడును సిమ్లాశాసనసభాభవనములనుండి శాసనసభ్యులచే బంపబడిన వివాహ గర్భాధాన శాసనవిష వాయువులనుండి క్రుంగటి వేళ్ళతో గూడ గూలిపోవ సమకట్టియున్నయీ కల్పవృక్షమును ప్రత్యస్త్ర ప్రయోగములచే విషవాయువుల హరింపజేసి యందు విజృంభించిన యావిష వృక్షమును క్రుంగటివేరుతో నిర్మూలించుటకు యత్నించకపోయినచో వెంటనే యధఃపతనము తప్పదు. ఈవిషవృక్షమునకు క్రుంగటి వేరు స్వేచ్ఛందచారము. హిందూమత కల్పవృక్షమునకు స్త్రీ వివాహమే క్రుంగటివేరు. ఈ స్త్రీవివాహధర్మ మెపుడు భ్రష్టమగునో యపుడే హిందూమత ధర్మములన్నియు భ్రష్టములగును

శ్లో॥ అనిందితైః స్త్రీవివాహై। రనింద్యా భవతి ప్రజా నిందితై ర్నిందితా నౄణాం తస్మా న్నింద్యా న్వివర్జయేత్॥ కువివాహైః క్రియాలోపై ర్వేదానధ్యయనేనచ।కులాన్యకులతాం యాంతి బ్రాహ్మణాతిక్రమేణచ॥ యథాయుక్తో వివాహ స్తథా యుక్తా ప్రజా భవతి) ఇత్యాది వచనములచే మన్వాపస్తంబాదులు నింద్య వివాహములచే

నింద్యసంతానము కల్గి కులభ్రష్టులగుదురని వేనోళ్ళ జాటుచున్నారు. రజస్వలావివాహము విధవావివాహము మున్నగు దుర్వివాహములు జాతి కుల మత భ్రంశకములగుచు సర్వ హిందూ ధర్మ నిర్మూలకములనుటలో మతాంతర దుర్వాసనా వాసితులుకాని యార్యమతస్థులకు సంశయమించుకంతయు నుండదు. సంప్రదాయ శుద్ధముగ శాస్త్రముల నభ్యసించిన యెవ్వండితుడు కాని సర్వస్మృతి నిషిద్ధములై జాతిమత భ్రంశాపాదకములగు రజస్వలావివాహ విధవా వివాహములను శాస్త్రసమ్మతములని చెప్ప సాహసించడు. పొట్టకూటికై విపరీత వాసనా వాసితులగు వారి నాశ్రయించి వారి యనుగ్రహమే సర్వేశ్వరానుగ్రహముగ భావించి వారు మెచ్చునొందుటకై తనకుగల యల్ప సంస్కృత భాషాజ్ఞానమే సర్వపరిజ్ఞానమునుగా నటించి యపార్థ కల్పనలతో వారి నానందపరచుచు బ్రతుకుపండితాభాసులు రజస్వలా వివాహాదికములు శాస్త్రసమ్మతములని చెప్పవచ్చును. "జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం నరంజయతి" అనునట్టిపుడట్టి జ్ఞానలవదుర్విదగ్ధులకు సమాధాన మివ్వవలసినపని లేదు. శాస్త్రీయ పరిభాషాజ్ఞానమే లేనివారితో శాస్త్రీయవాదమునకు గడంగుట గొప్ప తప్పు. బ్రాహ్మణబాలిక వివాహము లేక రజస్వలయైనచో దానినింట నుండి వెంటనే వెడలగొట్టి విడుచుటయే ప్రాయశ్చిత్తము. కాని వేరు ప్రాయశ్చిత్తములతో వివాహమును దానికి శాస్త్రకారులంగీకరింప లేదు. క్షత్రియబాలికకు స్వయం వరాదులున్న కాలమునను రజస్వలకాకమున్నే స్వయంవరాదిపూర్వక వివాహము శాస్త్రసమ్మతము. అట్లు వివాహము కాకపూర్వము రజస్వలయైనచో మూడు సంవత్సరములలోగా దండ్రి యామెకు వివాహము జేయవచ్చును. అట్టి రజస్వల యగు బాలికకు వివాహము చేయవలసివచ్చినపుడు తండ్రియు నాకన్యకయు దాని వివాహమాడు వరుడును వేశ్వరుగ

ప్రాయశ్చిత్తములఁ జేసికొని యనంతరమున వివాహము చేయవచ్చును. ఇది రజస్వల కాకపూర్వము గొప్పవిపత్తులవలన జేయనేరని తండ్రి కాపద్ధర్మము. ఇచ్చట నాపత్తులనగ దేశోపద్రవము. శత్రుసైన్యములచే దేశమాక్రమింపబడుట మొదలగు శాస్త్రోక్తములే గ్రాహ్యములు. ఇట్టి యాపత్తులయం దాయా ప్రాయశ్చిత్తములం జేసి క్షత్రియుఁడు మూఁడుసంవత్సరములలోపల వివాహముం జేయవచ్చును. మూఁడు సంవత్సరములు దాటినచో నా కన్యకయందు తండ్రికిహక్కు-తొలగిపోవును. పిమ్మట నాల్గవసంవత్సరము దాటకుండ నాకన్య తనకు సజాతీయుడును మంచిగుణములు కలవాఁడునగు వరుని వరించి వివాహమాడితీరవలయును. ఇది కన్య కాపద్ధర్మము. ఇది "ఇచ్ఛయాన్యోన్య సంయోగః" ఇత్యాది వచనబోధిత స్వయంవరమునకు కాలము. తండ్రి యనుజ్ఞచే జేయబడు సుప్రసిద్ధ స్వయంవరమునకు రజస్వల కాకపూర్వమే కాలము. ఇదంతయు రాక్షసస్వయంవర వివాహములు కల పూర్వకాలమునందు క్షత్రియులకు విధింపబడినది. ఇప్పుడట్టి వివాహములు క్షత్రియులలో నెచటను గాన్పించుటలేదు-ప్రాజాపత్య వివాహములే జరుగుచున్నవి. వాటికి రజస్వలకాకమున్నె కాలము. పైన వ్రాసిన యాపత్తులు కూడ యిపుడు లేవు. అట్లు తటస్థించినప్పుడు శాస్త్రోక్తప్రాయశ్చిత్తములతో చేయవలయును. కావున నిప్పటి క్షత్రియులకుగూడ రజస్వలా వివాహము మంచిదికాదు. ఇది వైశ్యులకు బ్రాహ్మణులకువలెనే స్వయంవరాధికారములు లేకపోవుట వలనను నేటివర కేయుగమునందైన నత్యంతాపద్ధర్మముగనైన ప్రాయశ్చిత్తపూర్వకముగ నాచరింపబడకపోవుటవలనను సర్వస్మృతి నిషిద్ధమగు రజస్వలావివాహము వారికిగూడ జాతిమతభ్రంశకమే యగును. ఈ విషయమునే "స్వయంవరః క్షత్రియాణా మితీయం ప్రథితా శ్రుతిః" అని క్షత్రియులకే స్వయంవరాధికారము గాని యితరులకు లేదను

మహాభారతద్రౌపదీస్వయంవర పర్వవచనముచేనిరూపింపబడినది. శూద్రులకు గూడ భ్రూణహత్యాదోషాపాదకమగుటచే రజస్వలావివాహము న్యాయముకాదు. ఈ విషయములన్నియు మావజ్రదర్పణమున సపరిష్కారముగ విస్తరించి నిరూపింపబడినవి. ఇపుడు మనకట్టిశాస్త్రవాదములతో బనిలేదు. ముట్టుదానిపెండ్లియు విధవపెండ్లియు తప్పని యార్యజాతీయులగు నాడువారు మొదలు పెద్దపండితుల వరకూ నెవరికి తెలియదు. ఇట్లాబాలగోపాలముగ ననార్యజాతికంతకును తెలిసిన విషయమున శాస్త్రవాదము లెందులకు. విదేశీయ వేష భాషాలంకృతులై విదేశీయకర్మమోహితులై స్వచ్ఛందచారప్రవృత్తులగు విపరీతవాసనావాసితుల మరలించుట కెప్పుడైన నివి యుపయోగించునా. " పిత్తేన దూనే రసనే సితాపి తిక్తాయతే" యనునట్లు పైత్యపు నాలుకవానికి పంచదార వెగటగును. ఆపైత్యము దిగినగాని దాని తీపి యెట్లు తెలియును.? ఆపైత్యమిపుడు కొంతకాలమువరకును దిగదు. కమిటీ రిపోర్టుతోగూడ శారదాస్మృతి పూర్తిగ నమలునకు వచ్చి యిదివరకుపయోగింపబడుచున్న సంఘసంస్కార మాత్మసంస్కారమునకే ప్రవర్తించి బహుసంఖ్యాకులుగ వ్యాసకర్ణాదులుదయించి వివాహములు రిజిష్టరీ కావడమే కష్టసాధ్యమై సంవత్సరమునకు రెండుమూడుసార్లు రిజిష్టరీకావలసిన శ్లైర్పడుట తటస్థించి వివాహ నిర్మూలన శాసనపు బిల్లునే యెపుడు ప్రవేశపెట్టవలసివచ్చునో యటులనే తన కుమారితను డాక్టరువద్దకు తీసుకొనివెళ్ళి గర్భాధానార్హురాలినిగా డాక్టరుగారిచే సర్టిఫైపొందించుటలో తన సర్వస్వాహారణమైనపుడును కొలదిగ నాపైత్యము దిగిన దిగవచ్చును. అపుడుకూడ ప్రభుత్వము వారి సహాయముననో ప్రజలకండ్లలో దుమ్ముగొట్టి యార్జించిన ద్రవ్యముననో వారొకవేళ పైకి తమ కష్టముల బాపుకొన్నట్లు నటించినను ప్రజాసామాన్యముయొక్క గతి యెట్టిదగునో యెవరు చెప్పగలరు.

నూటికి తొంబదియేడుగురు రజస్వలా వివాహములనే చేయుచున్నా రని వీరు లెక్కచెప్పుచున్నారుగదా? ఈ రజస్వలా వివాహములంజేసి కొన్నవారికి పుట్టిన సంతానమంతయు బలిష్ఠముగానుండి యుద్ధవీరులు గానున్నపు డీముగ్గురుమాత్రమే బలహీనులుగానున్న దేశమున కేకొదువ మూడినదో తెలియదు. వీరు చెప్పు శిశుమరణ సంఖ్యయంతయు బ్రాహ్మణ వైశ్యులలోనే కలదా? అట్లు చూపించగలరా? చూపించిరా? 14 వత్సరములు దాటినపిమ్మట వివాహముం జేసిన దాని భర్తను పోకుండ నాపగలుగుదురా? 8 వత్సరముల పిల్లలకు వివాహములంజేసిన వారిభర్తలందరును పోవుచున్నారా?పోయిరా? ఈసభ్యులందరి తల్లులును రజస్వల లయిన పిమ్మటనే వివాహితలయిరా? అందువలననే వీరింతబుద్ధి దేహదార్ఢ్యములంగల్గి ధర్మనిర్ణాయకులు కాగల్గిరా? ఇష్టమున్న సహగమనము చేయవచ్చును. లేకున్న యావజ్జీవ బ్రహ్మచర్యతో నుండవచ్చునను సహగమన విధిని సర్వధర్మ నిర్మూలకమై జాతిమతాధఃపాతసంపాదకమగు రజస్వలా వివాహమునకు దృష్టాంతముగ నిచ్చి శ్రీ ప్రభుత్వమువారిని మోసపుచ్చుట తగునా. పానుగల్లు ప్రభుత్వము దేవోత్సవ విధ్వంసనముం గావించినట్లే శారదాగారి ప్రభుత్వము వివాహగర్భాధాన ధర్మవిధ్వంసకమైనది. వర్షము కురిసినవెంటనే క్షేత్రమునందు విత్తనముల జల్లకూడదనియు 6 మాసములు మెండగట్టిన బలిష్ఠమగును గనుక నంతవరకాపియుంచమనియు గూడ వీరు ముందుశాసింతురనుటలో నాశ్చర్యములేదు. ఇక గొలదిరోజులలో విధవావివాహ నిర్బంధన శాసనము గూడ ప్రవేశపెట్టబడును. కావున నాశాసన మిపుడున్న విధవలకందరకును వర్తింపజేయబడును. అందుచే నిపుడున్న విధవరాండ్రిందరు వయస్సుతో నిమిత్తములేక వివాహమునకు సంసిద్ధులు కావలసియున్నారు. ఇన్నిశాసనములంజేసి దేశమునుద్ధరింప బాటుబడు వీరికి వివాహనిర్మూలన శాసనమునే ప్రవేశపెట్టు బుద్ధి యేల యుదయించ

లేదో గానరాకున్నది. వేశ్యలకువలెనే యొకడు భర్తయను నియమము లేకున్నచో సర్వస్వతంత్రితలో విధవాశబ్దము నొందక యర్థకామముల ననుభవింతురే—ఇదికూడ కొలదికాలమునకే రావచ్చును. కాని మతవిషయమున నెంతమాత్రమును జోక్యమును కల్గించుకొనమని యభయహస్తమిచ్చి చల్లని ధర్మప్రభుత్వమని విఖ్యాతిజెందిన శ్రీప్రభుత్వమువారి తరఫున క్రేరారుగారు (ఈబిల్లును ప్రభుత్వమువారు మనస్ఫూర్తిగా నామోదించెదరు. సమర్థించెదరు) అని చర్చకు పూర్వమే చెప్పుటమాత్రము మిక్కిలి యాశ్చర్యకరము. రాజభక్తిపరాయణులై యెట్టి రాజకీయమునందును జోక్యమును కలుగజేసికొనక స్వధర్మానుష్ఠాన తత్పరులగు బ్రాహ్మణాదుల జాతిమత ధర్మముల నిర్మూలించు హిందూమత ధర్మద్వేషులగు సంస్కర్తల దుష్టశాసనమునకు ప్రభుత్వమువా రనుమతినిచ్చుట వారి కపటవాక్యములకు మోహితులగుట పిరి దుర్గతియని చెప్పవలసినందులకు జింతిల్లుచున్నాము. నిష్కారణముగ ప్రజాసామాన్యముయొక్క శాశ్వత మత ధర్మముల నిర్మూలించుట వివేకవంతులగు ప్రభుత్వమువారికి న్యాయమైయుండదు. కమిటీవారు ప్రజాసామాన్యముయొక్క యభిప్రాయమును తెలిసికొనలేదు. ఈ శారదాబిల్లు సందర్భమున ప్రజాసామాన్యములో వేయికొకరును గూడ నామోదించినవారు లేరు. పల్లెటూరి ప్రజల నసలే కనుగొనలేదు. పట్టణములయందైనను రిఫార్మర్ల వలననే సాక్ష్యము లధికముగ దీసికొనబడినవి. ప్రభుత్వమువారు జనాభాలెక్కల మాదిరిని ప్రతిగ్రామమునందును ప్రజల యభిప్రాయమును తెలిసికొనిన నీతత్వము తేటపడియుండును. అట్లు చేయలేదు. హిందూధర్మశాస్త్రి పండితుల యొక్కగాని ధర్మాచార్య పీఠాధిపతుల యొక్కగాని యభిప్రాయములను కమిటీవారు పాటించలేదు. ఇట్టిస్థితిలో జాతి మత భ్రంశకమగు నీబిల్లు నామోదించి యాచరించువారు యిదివరలో రజస్వలావివాహ

ములంగూడ జేయుచున్న తెగలవారామోదింతురేమో కాని యితర జాతీయులగు బ్రాహ్మణ వైశ్యాదులలో రిఫార్మర్లుగాక తక్కినవారు ప్రాణత్యాగమునైన జేతురుగాని యీబిల్లు ప్రకారమాచరించి జాతి మత భ్రష్టులగుట కిచ్ఛగింపరు. కాంగ్రెస్‌నందుండి స్వరాజ్యవాదులలో చేరి యాందోళనము జేయువారుకూడా యింగ్లీషు భాషావాసన గల్గి రిఫార్మర్లుగా నుండువారే సాధారణముగానున్నారు. పూర్వాచార పరాయణులగు వారెట్టి రాజకీయమునను ప్రవేశించరు వీరు రాజభక్తి పరాయణులు. సంస్కర్తల మోసపు వాక్యములవలన యవివేకులగు గొందరత్యల్ప సంఖ్యాకులు శారదాబిల్లు నామోదించినట్లు వ్రాసిన మాదిరీని గాంధిగారు మున్నగు స్వరాజ్యవాదుల మోసపు వాక్యములకు మొదట నత్యల్ప సంఖ్యాకులు కాంగ్రెసు సంఘములయందు జేరిననూ అస్పృశ్యతా నివారణాది ధర్మబాహ్యముల ప్రసక్తివచ్చిన తోడనే యటనుండి తొలగిరి. ఇపుడు కాంగ్రెసు సంఘములయందు పూర్వాచారపరాయణులెవ్వరును లేరు. వీరికి కాంగ్రెసుతో సంబంధ మెంతమాత్రమును లేదు. ఇట్టిస్థితిలో ప్రభుత్వమువారు వీరి మొరల నాలకించకపోవుట విషాదకరము. ఏవిధముచేతనైననూ హిందూమత మునకిపుడు పరీక్షాకాల మేతెంచినది. న్యాయముగు హిందూమతము నవలంబించినవారు కలరో లేరో—తెలియవలసియున్నది. ఆర్యమహాశయులారా! సనాతన ధర్మపరాయణులారా! నేటికైనను సంఘ సంస్కరణ స్వరూపము గోచరించినదా. గాంధి మున్నగు దేశోద్ధారకుల దేశోద్ధరణము గోచరించినదా! శాసన సభ్యులార్ధికాంశమున నిసుమంతయు నుపకారమును చేయలేకపోవుటయేకాక కాని కార్డు నర్ధణాకును, కవరణావరకును తెచ్చి ఈరీతిగనున్న గోడింగూడ జెడగొట్టిరి కదా. దేవాదాయధర్మాదాయముల బిల్లు దేవదాసీబిల్లు వగైరాలచే దేవాదాయ ధర్మాదాయములను దేవోత్సవములను యెట్టిస్థితికిం దెచ్చిరో చివరకు వర్ణాశ్రమ ధర్మముల నీ శారదాబిల్లుచే నెట్లునిర్మూలించి మనల జాతిమత భ్రష్టులంజేయ సాహసించిరో కనులదెరచి యిపుడైనను జూడుడు.

స్వరాజ్యవాదులగు దేశోద్ధారకులు స్వాతంత్ర్య సంపాదకులు నిర్బంధవిధానమును పశుబలమని నిరసించుచున్న నాయకశేఖరులు శారదాబిల్లు నామోదింపజేయుటలో నెంత వారిశక్తి నుపయోగించిరో యెన్ని వేల శెలిగ్రాముల నప్పించిరో స్వాభిప్రాయముల నెటుల వెలిబుచ్చినారో విమర్శించుకొనుడు. ఇట్టివారే ముందు స్వరాజ్యమును సంపాదించి యజ్ఞోపవీతమును ధరించినవారికి జైలువిధించు ప్రభువులయ్యెదరు. సంఘసంస్కరణమారకద్రవ్య మెవనితలకెక్కెనో వాని సంబంధమునువిడుచుకొన మీకుగలరాజభక్తిని శ్రీవారికివెల్లడించుకొని మీరొకప్రత్యేకసంఘముగ జేరి, రాజకీయమునగూడ నెట్టిసంస్కరణములతోను నిమిత్తములేకుండ శ్రీ శ్రీ శ్రీ విక్టోరియా మహారాజ్ఞి ప్రభుత్వ పద్ధతినేగోరి ధర్మమార్గమున బాలింపబడుచు బూర్వసుఖమునొందుటయే శ్రేయస్కరము- కాని యన్యమార్గము శ్రేయస్కరముకాదని మాయభిప్రాయము. ఈసంఘసంస్కర్తలు ధర్మశాస్త్రవిరుద్ధములగు వార్సత్వపుబిల్లుల ననేకముల బ్రవేశపెట్టుచున్నారు. ప్రస్తుతము స్టేటుకౌన్సిలువారిచేగూడ నామోదింపబడిన శారదాబిల్లు హిందూమతస్థులగు బ్రాహ్మణాది జాతీయులకు పైనవివరించిన ప్రకారము శాస్త్రవిరుద్ధమగుటచే పూర్వాచార పరాయణులగు వారికిది గరళప్రాయము. ఆబిల్లుప్రకారము రజస్వలా వివాహములం జేసినచో మనజాతి మతధర్మములకు మరణము తప్పదు. అట్లుచేయనిచో మనభౌతిక శరీరములకు కారాగృహవాసశిక్షణముతప్పదు. ఇందులోనెద్దియైననూ మన కసహ్యమే- కాని శ్రీ శ్రీ శ్రీ గవర్ణరుజనరలుగారు దీనివీటో చేయనిచో యేదియో యొకటి తప్పదు. లేదా—సంతాననిరోధ కౌషధమును సేకరించి సృష్టి నాపివేయవలసివచ్చును. ఇప్పుడున్నవారిని విడచి యరణ్యములకు బోయి తపంబొనర్చి యీ సంతతివలన బరలోకమును నాశించక ప్రకృతముననున్నవారు తరించవచ్చును. ముందు దేశమంతయు గానీనులచే వ్యాపింపబడి యభివృద్ధి చెందును. ఇందులకు కర్తవ్యమును నాయకు లాలోచించి వెంటనే నిరూపింతురుగాక - ఏవిధముచేతనైనను హిందూమతమునకిపుడు పరీ

తూకాల మే తెంచినది. న్యాయమగు హిందూమతము నవలంబించిన వారు కలరో లేరో తెలియవలసియున్నది—అట్టివారెందరు కలరో శాసనోల్లంఘన విధిచే లోకమునకు జాటుదురుగాక. అసువులు మేన నున్నంతవరకును జాతిమతధర్మముల విడువకుందురుగాక—బ్రహ్మదండమును స్థాపింతురుగాక. సత్యార్యు లగుదురుగాక —

—:o·—

"కర్నూలు మండల వర్ణాశ్రమ ధర్మరక్షక మహాసభా"

శ్లో॥ రాక్షసాః కలి మాశ్రిత్య జాయంతే బ్రహ్మయోనిషు
బ్రాహ్మణానేవ బాధంతే తత్రాపి శ్రోత్రియాన్కృశాన్॥

సనాతనధర్మావలంబినః! ఆస్తికమహాశయాః ?

సావధానా భవంత్వస్మదీయవిజ్ఞాపనాసమాకర్ణనే.

సాంప్రతం॥ కలిబలాంచలేపన హీనసర్వవర్ణాః స్వస్వవర్ణోచితధర్మానతిలంఘ్య ప్రవర్తంతే తత్రాపి కేచన శ్రౌతస్మార్తధర్మవిరుద్ధం ప్రౌఢావివాహాదికం లోకకల్యాణ సంధాయకమితి మన్యమానాః తదేవ శాసనరూపేణ పర్యవసన్నం చేత్ లోకస్య మహానుపకారో భవేదితి సామ్రాజ్యశాసనసదసి శాసనరూపతయా పరిణమయితుం ప్రావేశయన్. అంగీకృతంచ తత్రత్యపార్శ్వదై శ్శాసనితం. తదేతత్సనాతనధర్మావలంబినాం శ్రోత్రియాణా మన్యేషాం చాతీవ స్వధర్మనిర్మూలక మభూత్. తస్మాదేతాదృశానర్థక పరిహారాయ శాస్త్రసమ్మత స్వస్వధర్మరక్షణార్థం కర్నూలునగరవాస్తవ్యై రాస్తిక మహాజనైరేకా "మండల వర్ణాశ్రమ ధర్మరక్షకమహాసభా" నిర్ణీతా. తత్ర ప్రతిభానువాసరం సనాతనధర్మరక్షణోపాయాః సమ్యగ్వివిత్య పండితై ర్నిర్ణీయంతే. లోకోపకారార్థం ప్రకటీక్రియంతే చ. ఏతత్సభామేళన పత్రికాదివిలేఖన పత్రికాముద్రణార్థ మత్రత్యాః ధార్మికాః పరోపకారధురీణాః యథాశక్తి ద్రవ్యసహాయ మకార్షన్ ॥

ఏవం. పుల్లాపంతుల రామచంద్రః
కార్యదర్శీ.

శా॥ అంబా? నీదయ కంతులేదుగద? ప్రత్యక్షంబుగా రాత్రి స్వ
ప్నంబందుఁ బొడకట్టి, తేదియొ శుభావాప్తిన్ భవన్మూర్తి దృ
ష్టంబై తెల్పుట నిక్క, మయ్యది సుతశ్వాసామయోచ్ఛిత్తి క
న్యంబై యుండదు, నాదునిశ్చయము తథ్యంబౌతఁ గామేశ్వరీ ॥

మ॥ వడుగుల్ జేయఁగ వీలులే దనినమావాసిన్ భవత్సత్కృపా
జడధిస్నానము నేడు పెండ్లికొడుకున్ జల్పించి యుత్సాహ మె
క్కుడుగా నా కొడుకుఁ గూర్చె, నీదునడుగుల్ గొల్వన్ మొదల్ వెట్టి మె
వ్వఁడుగానీ చెడిపోఁడు భద్రములు సంపాదించుఁ గామేశ్వరీ ॥

మ॥ పరమాదృష్టము పెట్టిపుట్టినటు లే భావించి గర్వింతు దు
స్తర మీహాణాశక్యమ్మునం దితరభాషన్ బొట్టకై నేర్వ కే
సురభాషన్ బరియించి యక్కతన సంస్తుత్యుండనై మించితిన్
సిరియున్ సంపదగూడ నీకరుణచేఁ జేకొంటిఁ గామేశ్వరీ ॥ ౧౯౧

మ॥ కలిగెన్ "లే" దనుకొన్నసంతతియు, భాగ్యం బబ్బె, నానందసం
కుల మయ్యెన్ జని, షష్టిపూర్తియును నాకున్ దాపుగావచ్చె నో
లలితాంబా? యిఁక నొక్కకోర్కి, యది వాలాయమ్ము మద్విద్య ల
ర్మిలి మత్పుత్రిలయం దమర్చుటయె సుమ్మీ తల్లి? కామేశ్వరీ ॥

మ॥ కల రిక్కాలమునం దనేకులు ధనాకాంక్షాపరిధానమ్ములా
పలువిద్దెల్ పఠియించి యక్కతన సంపన్నత్వమున్ గాంచి పు
త్రులఁ దద్విద్యలయందుఁ జొన్పెడియిహార్థుల్; నాకుఁ బ్రాచీనవి
ద్యలయం దెక్కుడునాదరం బగుట నిట్లర్థింతుఁ గామేశ్వరీ ॥ ౧౯౩

శా॥ "విద్దెల్ ద్రవ్యముకోస" మన్ననుడికిన్ విజ్ఞుల్ ప్రమోదింప రే
పొద్దో దేననొ పొట్ట నింపికొని రేపున్ మాపు సద్వ్యాపృతిన్
దద్దన్ గాలముపుచ్చుచే ద్విజులకున్ ధర్మమ్ముగాఁ బూర్వపుం
బెద్దల్ సెప్పిరి; నేను వారినుడులే ప్రేమింతుఁ గామేశ్వరీ ॥ ౧౯౪

మ॥ ఒకసిద్ధాంతి లిఖించె ‘ షష్టి ’ యని వేఱొక్కం డశీత్యబ్దముల్
ప్రకటించెన్ మఱి నాకు నాయు వెది సంభావ్యంబు? పక్షద్వయా
నకుఁగూడన్ గ్రహవృత్తి సాధకముగా నాబుద్ధికిన్ దోఁచు దే
నికిఁ బ్రామాణ్యమొ నాకెఱుంగఁదరమే ? నిక్కంబు కామేశ్వరీ॥

మ॥ అరయన్ షష్టియె యైనచోఁ బ్రకృతదేహస్వాస్థ్యమె చాలుఁ,ద్వ
త్కరుణోద్రేక మశీతిదాఁకఁ జనుచో దార్ఢ్యమ్ము సంపాద్య మే
వెరవో దానికి నీవ చూడవలెఁ ద్వద్వీక్షామృతం బబ్బుచో
నోరుమున్ దేహబల, మ్మనామయత నాయు స్సొందుఁ గామేశ్వరీ॥

శా॥ “ఆయు స్సెక్కుడుగా నొసంగు” మని నిన్ యాచింప నోతల్లి? యే
యాయాసమ్మును లేనిజీవితము నే యాచింతుఁ గేల్మోడ్చి; యో
శ్రేయోదాయిని? నాదుతప్పిదము లార్తిన్ బోలెఁ బోకార్పు,మా
మ్నాయధ్యేయము త్వత్పదద్వయ మెదం బాటింతుఁ గామేశ్వరీ ॥

శా॥ అంతో యింతయొ విద్య నిచ్చితివి, లోకారాధ్యుఁ గావించి, తా
శాంతశ్రాంతయశం బొసంగితి, వపత్యైశ్వర్యముల్ గూర్చి, తే
మంతుల్ సేసిన నన్నుఁ బుత్రునిబలెన్ మన్నించి రక్షించి, తే
చింతల్లేనిత్వదంఘ్రిసేవన మిఁకన్ జేకూర్పు కామేశ్వరీ ॥ ౧౯౮

శా॥ కళ్యాణంబు లొనర్చు టొప్పుఁగద ? తోకం బిచ్చియున్నప్పుడో
కళ్యాణీ ? యిది నీ వెఱింగినదియే కాఁబట్టి సుంతేని వై
కల్యం బేర్పడకుండ నాదుప్రకృతిన్ గాపాడు మోయమ్మ ? సా
ఫల్యం బప్పుడు నాదుసంస్కృతికి సంప్రాప్తించుఁ గామేశ్వరీ॥ ౧౯౯

శా॥ ఏమో నీదయ యెట్లువచ్చిన సరే, యీనన్ను నీభక్తుఁగా
సామాన్యప్రజల్గున్ మహామహులు నిచ్చల్ మెచ్చికొంచుంద్రు, నా
సేమంబెల్ల భవద్వశంబ, యెటు వాసిన్ గూర్చి రక్షించెదో ?
ప్రేమింపం దగువాఁడనేనిఁ దఱితోఁ బ్రేమింపు కామేశ్వరీ॥ ౨౦౦

శా॥ ఆశ్వాసాంతముదాఁక శ్రావ్య మగుకావ్యంబట్టులే జీవితం
బాశ్వాసాంతముదాఁక రమ్యమగుచో నాశాస్యమై సవ్యమై
శశ్వన్మంగళసంగతంబునయి విశ్వశ్రేయమై పొల్చునో
విశ్వేశీ ? యటులౌట సారెకిటు నావిజ్ఞప్తి కామేశ్వరీ॥ ౨౦౧

మ॥ ఇహసౌఖ్యం బనుభూత మాయె, సగ మాయెన్ భుక్త, [మోయమ్మరో ?
గ్రహవర్గాయువునందు, నాకు నిఁక భోగ్యం బెంతకాల మ్మను
గ్రహపూర్వంబుగ నీ వొసంగెదవొ ? తత్కాలంబు జ్ఞానోదయ
స్పృహణీయం బగునట్లొనర్చుటయె నాసేమంబు కామేశ్వరీ॥ ౨౦౨

మ॥ ఇల దీనిన్ బఠియించువారికి సుఖ మ్మెల్కాలముల్ గల్గు వా
రల సంతాన మనామయమ్మగుచు దీర్ఘంబైనయాయుస్సుతోఁ
జెలఁగున్, వాండ్రకు విద్యయు న్విభవమున్ జెన్నారు, నాకల్పముల్
గలిసంహారకమంత్రమై యలరు నీకబ్బంబు కామేశ్వరీ॥ ౨౦3

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఇది శ్రీతిరుపతివేంకటీయ మగు

నారోగ్యకామేశ్వరి

సమాప్తము.

సర్వే జనా స్సుఖినో భవంతు

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

# ప్రాతస్స్మరణపంచకము

శ్లో॥ ప్రాత ర్వదామి తవ వేంకటనాధనామ
శేషాద్రివాస ఇతి భక్తజనార్తిహేతి
శార్ఙ్గీఽతి చక్రధర ఇ త్యఘదైత్యహంతే
తీందాద్రినుజాత ఇతి సర్వజగత్ప్రవేతి॥

శ్లో॥ ప్రాత ర్భజామి రఘునాయకకల్పకద్రుం
సౌమిత్రిముఖ్యప్రియసోదరశాఖ మాద్యం
సీతాలతం కుశలవాభిధపుష్పయుక్తం
భక్తాళిసేవిత మనంతఫలం మనోజ్ఞం॥

శ్లో॥ ప్రాత స్స్మరామి రఘునాధముఖారవిందం
సంపూర్ణచంద్రసదృశం సతతప్రసన్నం
కర్ణాంతగామినయనం ఘనకుండలాఢ్యం
సస్మేరగండఫలకం రచితోర్ధ్వపుండ్రం॥

శ్లో॥ ప్రాత ర్నమామి హృది వేంకటనాయకాంఘ్రిం
సంసృత్యరణ్యదవవహ్నిమహాఘనాశం
బ్రహ్మాదినిర్జరవరైః పరిపూజ్యమానం
చక్రాంబుజధ్వజముఖాఖిలభాగ్యరేఖం॥

శ్లో॥ ప్రాత స్తువే రఘుపతిం మహిజాసనాథం
వేదాంతవేద్య మనఘం కరుణాసముద్రం
రక్షస్సమూహవిలయస్య ధృతావతారం
రాజీవనేత్ర మరుణాన్వయసింధుచంద్రం॥

శ్లో॥ యో వృత్తపంచక మిదం రఘునాయకస్య
పట్టాభిరామరచితం పఠతి ప్రభాతే
స శ్రీపతేః కరుణయేహ సుఖాని భుక్త్వా
నిశ్శంక మేతి తదనంతర మూర్ధ్వలోకం॥

కం॥ వారల నారులు ముప్పదియారుగురు పినాకి యుత్తమాంగంబునయం
దేరుపడినవారలు-విను మారాగప్రియుల పేరు లభివర్ణింతుꣳ. ౯౮౫

కం॥ గౌరయుఁ గోలావాలియును గౌరియు ద్రావిడియు దేవగాంధారియు నిం
కారీతి మాళకౌశికి శ్రీరాగంబునకు నమఁగుఁజెలియలు శూద్రా! ౯౮౬

తే॥ చరమమంజరియును గండగిరియు రామగిరియు నాందోళయును గౌళికియును దేవ
శాఖయును గూర్మసతులు వసంతునకును బైజవననామ సచ్ఛాద్రి! పరమభద్రి!

ఆ॥ స్తంభతీర్థ త్రిగుణ సమవేరి వైరాటి కుంకుమయు నహింస కూర్చనట్టి
భార్యలుగను జెప్పఁబడిరిచూ పంచమసంజ్ఞ రాగమునకు సచ్చతుర్థ! ౯౮౮

ఆ॥ భాష గక్తహంస భైరవీ కర్ణాటకులును వేలగులియు గుర్జరియును
భైరవాఖ్యరాగపత్నులునాఁ జేరుకొనఁగఁబడిరి వైజవనసమాఖ్య! ౯౮౯

తే॥ మధుర కామోద బంగాలి మఱియు నక్షినారికాఖ్యయు దేవాళి పేరటిఁడియు
దేవగిరియును మేఘాఖ్యమై విలసిలు రాగమున కర్ధదేహలు లోహహోగుణాఢ్య!

కం॥ వరయును దుంబియుఁ ద్రోటకి మఱియును మల్హారి సింధుమల్హారియునుꣳ
వరుసగ నటనారాయణు గరితలు మోడకియుఁ దోడుగా నాఱుగురుꣳ ౯౯౦

కం॥ వీగందఱునుం బనివిని గౌరికి గౌరీశునకును గైమోడ్చి యటꣳ
గూరిమిమగలంగూడి సచారుతనూవాహనముగ సంస్థితులగుదుꣳ ౯౯౧

సీ॥ మద్దెలవాయించి మఱి చతురతురవాద్యంబువాయించి వనజభవుఁడు
తాళంబుగొట్టి మాధవుఁడు పిల్లనగ్రోవి సుస్వరంబుగనూఁది సురవిభుండు
శూర్పరవంబును నేర్పుతోడను సల్పి యగ్ని పణవమొత్తి యశ్వినులును
ఘటవాదనముచేసి గణము లుపాంగవాద్యంబొనరించి చంద్రముఁడు రవియు
శృంగనాదమున భుజంగమవసువులు కనకశృంగనాదమునను సిద్ధు
లట్టు లెవరిచేతనైన యయ్యయివాద్యములను సురలు హర్ష జలధిఁ దేల్ప!

సీ॥ జెడలన్నియును విప్పి యొడలంతటుంగూడఁ బరిశుభ్రమైనట్టి భస్మమలఁది
పంచశీర్షములందు ఫణినిబద్ధంబులై డాలుడీల్కొను కిరీటములు పెట్టి
ఉరుహారములఁ గగం బొరయునట్లుగఁ దొడ్గి పదిచేతులం బది బాహుపురుల
భానుకోటిసమప్రభముఁ ద్రిలోకవ్యాపకమునా మహానటుకాయమునను
బార్వతియును మునులభార్యలు మునులును నున్నతాసనముల నుండిచూడ
సప్తసుస్వరముల సకలగంధర్వులుం బాడ నాడెఁ గొండవైని శివుఁడు. ౯౯౪

కం॥ హరపాదతలాహతమై పురకాననసహితమైన భూచక్రముతో
గిరియును గిరగిరఁదిరిగెను సురునాదముచేసికొనుచు నోవైజవనా! ౯౯౫

క॥ ఎనుబదినాలుగుకరములు మునుసృష్టములయ్యె నపుడు పురహరుచేతన్.
ఘనసూతవందిమాగధజన మానవసుర్మ్మవారి జననము గాంచెన్ ౯౯౬

ఆ॥ విశ్వగాత లైన వివిధగంధర్వులు భవునెడందనుండి ప్రభవమంది
ఈతకులకు ఋషుల కెంతయు నబ్రంబుగలుగఁజేసి. రేమిగలదుచెప్ప ౯౯౭

క॥ కిన్నరు లత్యంతంబగు నన్నుల వర్షంబుగురియ నటు నాట్యకెలల్
తన్నీలగ్రీవునిచేఁ జెన్నగఁ దాండవము వరుసఁ జేయంబడుడున్ ౯౯౮

తే॥ నిర్మలాకాశశోభిత నీరజాతపిహితకాసారముఖ ఫలవృక్షముల ర
వంతపాండుముఖచ్ఛవియగు శరత్తు చనియెఁ- గార్తికసితచతుర్దశియు వచ్చె. ౯౯౯

క॥ అపుడు మహానటుఁడెంతయు నిపుణతఁజూపుచు సమస్తనిజనటనఁడు కాఁ
గృపఁజూచి వికచసుందరలపనాంబుజయై యపర్ణ లలి నిట్లనియెన్. ౧౦౦౦

ఆ॥ "త్రిప్పరానియట్టి ద్విజశాపమునఁజేసి యెపుడు నీదులింగ మిలను బడునొ
అపుడు నర్మదాప్రవాహపునర్జన్మమై విశ్వపూజ్యమగుచు వెలయు నద్ది ౧౦౦౧

సీ॥ దేవదేవా! మహాదేవ! జగద్ధాత! శివశంకరా! నమస్కృతులునీకు
బ్రహ్మణ్యదేవ! కపర్ది! నీలగ్రీవ! బ్రహ్మగర్భా! శుభ్ర! ప్రణతినీకు
సితభూతిధర! పశుపతి! సవితా! సహస్రాక్ష! మహేశ! జోహారునీకు
కృత్తివాస! హిరణ్యరేత! హరా! భవ! మూర్తభావన! కేలుమోడ్పునీకు
కృష్ణ! శర్వ! పురుష! యీశాన! పంచాస్య! సూక్ష్మ! ధర్మ! భావ! జోతనీకు.
గణపతీ! కపాలి! గంగాధరా! గురూ! పూషదంతభంగ! మొగుపునీకు! ౧౦౦౨

సీ॥ రూప! నీరూప! విరూపాక్ష! భగలోచన! నిపాతి! గుణి! వందనంబునీకు
భస్మజననకారి! బ్రహ్మరూప! మహాస్వరూప! యోగాచార్య! మొ్రక్కునీకు
వైరాగ్యరూప! భవానీప్రియంకర! కాలచక్రా! చెంగనాలునీకు.
జగతీమహానందసంధాయకా! మహాపురుషపూజ్యా! చిన్నపూవునీకు.
వామదేవ! విప్రవహ్నిముఖాగ్రి! యుగ్రా! యఘోర! చక్రి! యంధకాసు
రాపవర్గదాయకా! గుణాతీత! యీశ్వర! మృడా! నమస్సులిడుదునీకు ౧౦౦౩

సీ॥ రచియింతునతి యమూర్తబ్రహ్మరూప! నీ. కాచరింతుఁ బురాంతకా! ప్రణామ
మొనరింతునీకు సద్యోజాత! గిడిగిడి చేతు మృగవ్యాధ! జేజె భక్తి
కావింతుఁ జాగిలి ఘనయజ్ఞవిధ్వంస! మరలింతు శాపంబు మన్మథహర!
ప్రణుతింతువిశ్వేశ! బహువిధములను నిన్. క్షమియింపు మత్కృతాగంబు దేవ! "
అని స్తుతించుటయును నమరయుతంబుగా హర్షపూర్ణుఁడును సమస్తతాండ
వవ్రతుండునగుచుఁ బైజవనా! భవుం డిట్టుమపలకొమార్తె కిట్టు లనియె. ౧౦౦౪

క౦॥ "ఎవఁడేతత్త్వత్కృత మద్‌స్తవనంబును భక్తితోడఁ దాఁ జదువునో యో
యవనీధ్రతనయ! వానికి భువి నిష్టవియోగ మెపుడు పొసఁగదుచుమ్మీ. ౧౦౦౬
తే॥ పుత్త్రకలత్రాట వి త్తపరిపూర్ణుఁడగుచు సఖిలజాడ్యవివర్జితుండై యిహమున
నన్నివిధముల భోగంబు లనుభవించి పొందఁగలుగును దుదకు మత్పురము వాఁడు"
క౦॥ అనియిట్లు పలికి యీశ్వరుఁ డనఘంబును హైమ్మవంబు నగు వామాంగం
బును గాత్యాయని కొసఁగిన మనమున సుప్రాంగి యాకె మఱి గ్రహియించెన్.
సీ॥ ధృతకపాలకరంబు సితవర్ణ మంతటుం గంఠార్ధమందున గరళయుతము
అభినవరుండమాలార్ధహారంబును బ్రహ్మాండకోటి కుత్పాదకంబు
ఉరుజటాభాసమానోత్తమాంగంబును గౌరశోభాకలాఖండరత్న
భాసావభాసితంబై సువర్ణాభరణాన్వితం బొకటు నహ్యాంగద మొక
టను సకృత్తివసనమును సదుకూలంబు నివల నవల నగుచు వృషభవాహ
నమును మత్స్యవాహనము నిరుప్రక్కలం గ్రాలఁ బొరిపదు లొకంటఁగలిగి
ఆ॥ ఒకటఁ జెలులతోడనొప్పెడిరూపంబుఁ జూచి బ్రహ్మఁదొట్టిసురవరేణ్యు
లలఘుభక్తి నట్టి యర్ధనారీశ్వరు నెంతయును స్తుతించు చిట్టులనిరి. ౧౦౦౯
సీ॥ "ఈవొక్కఁడవె జగంబెల్లెడ వ్యాపించి యఖిలదేహములందు నధివసింతు
జనకునివలె జీవసంరక్షకుండవు జననివి మఱి జీవసంజ్ఞకుఁడవు.
విశ్వసాక్షివి మఱి విశ్వబీజంబవు. బ్రహ్మాండముల వశపఱచికొందు.
జలరాశి నూర్మ్ములచందంబునను మఱి పుష్కరంబులలోన బుగ్గలట్టు
లుద్భవించి నీమనొడల బ్రహ్మాండమ్ము లడఁగు నీదునంగమంద మరల.
నేనొకప్డు నీదు నేత్రంబునుండియు ఫాలమందొకప్డు ప్రభవమగుదు. ౧౦౧౦
ఆ॥ ఇంకొకప్డు నీవు హిమవత్కుమారియుం బొందుసేసినప్డు పుట్టి జగము
సృష్టిసేయుచుందు. శివ! నీదునాజ్ఞ యందుందు మెపుడు సురల మందఱమును.
ఆ॥ అగు దనంతుఁడవు ననంతనై భవుఁడవు. నఖిలభంగములకు నద్భుతంపు
రూపుదాల్తుదేవ! యోపరమేశ! నీ వశివములఁ బవిత్ర మాచరింతు ౧౦౧౨
క౦॥ శివములు నిచ్చుచునుందువు భవానిరో! తపమ్ములకును ఫలమగుదువునీ.
వెవఁడు శివుఁడో హరివాఁ డెవఁడో హరి వాఁడె శివుఁడు. నిది నిజమనుచున్
ఆ॥ ఇట్లభేదబుద్ధి యించుకగలిగి యుష్మత్ప్రసాదమునను మాకు జనని!
దృష్టమును శ్రుతమగు త్రిజగముల్ లోపల బయల వ్యాప్తమగుచుఁ బరఁగెదీవు.
తే॥ భువనపూజ్యా! సురేశని! భువనవంద్య! యంబ! దేవేశి! దేవ! సాష్టాంగముగను
మ్రొక్కుచున్నార మంతఱమును ననుగ్రహింపుఁ" డనిపల్కి చనిరి యథేచ్ఛ సురలు
క౦॥ భవసింధుపోత మతుల మ్మవు నేతద్దివ్యరూప మాత్మను జింతిం
ప విముక్తసంగమయి హైజవనా! బ్రహ్మమునఁగలయు జగ మేమందున్ ౧౦౧౬

## —• లక్ష్మీనారాయణ మహిమము •—

ఆ॥ ఈప్రకారముగను హిమవత్కుమారిక యిడిన శాపమునను నెల్లసురలు
సంతువడయలేక సంతతం బెంతయు వంత ననుభవింపవలసె నార! ౧౦౧౭
కం॥ సాలగ్రామము గండకి నాలీల మహేశలింగ మగు నర్మద సు
శ్రీలలితములై స్వయముగఁ గ్రాలు నకృత్రిమములగుచు క్షమనవి రెండుఙ్
కం॥ ఇరువదినాలుగువిధముల వరసాలగ్రామశిలల వర్తిల్లెడి శ్రీ
ధరుని బరీక్షింపఁగనగు. హరలింగం బేకరూపమయియే యుండుఙ్ ౧౦౧౯
కం॥ సాలగ్రామజనుస్థలమై లలివహియించునట్టి యాగండకి కీ
లాలము గ్రోలియు నాడియు నోలిం బ్రజ బ్రహ్మపదము నొందు ధ్రువముగఙ్.
తే॥ గండకీసంభవంబౌచుఁ గ్రాలునట్టి యాశిలను విధివత్తుగా నర్చితంబుఁ
జేసినట్టేఁడు యోగసంసిద్ధివడని శుద్ధ మానసుఁడగును సచ్ఛాద్రివర్య! ౧౦౨౧
కం॥ ఎది నీవడిగినవాఁడవొ యది యుదితమునీ కిఁకఙ్ మహాదేవున కే
విధమున బ్రాహ్మణశాపం బొదవెనొ వచియింతు విను మహోపైజవనా
కం॥ హరతాండవసంబంధము ధరజాదేహార్ధవర్ణితంబును వాణీ
వర నుతియుతమును నగు నీవరకథ విని బరమగతిని బడసెదరు జనుల్ ౧౦౨౩
కం॥ శ్లోకమొ శ్లోకార్ధంబో శ్లోకచతుర్థాంశమో విలుప్తవిరోధం
బై కౌటిల్యము మానము లేక పఠింప సుగతి యవలీల లభించుఙ్. ౧౦౨౪
కం॥ చాతుర్మాస్యంబుననే యేతత్కథ విన్నఁ జదువ నిల ధనపుత్రా
న్వీతంబై జన మెంతయుఁ జేతశ్చింతితపదార్థసిద్ధిని బడయుఙ్. ౧౦౨౫
తే॥ ఎట్లు బ్రహ్మాదిదేవత లెల్లఁ గూడి యర్ధనారీశ్వరేశ్వరు నంతికమున
గీతవాద్యాభియోగంపుఁ గృతి నవాప్తసిద్ధులై రట్లు పైప్రజ సిద్ధివొందు. ౧౦౨౬
ఆ॥ వానకాలములోన వాసుదేవమహేశ్వరాంబికల గుఱించి యధికమైన
భక్తియోగ మాత్మపరిశుద్ధిమైఁజేయు నరుఁడు కాఁడిఁకఙ్ స్తనంధయుండు.
కం॥ గణపతిపూజ్యుఁడు నారాయణుఁడు పరున్నప్పడైన. నంతకుఁబూజ్యం
డణిమాదిసిద్ధులొదవెడు నణఁచువతోఁ జేయఁబడిన యాతనిపూజఙ్. ౧౦౨౮
ఆ॥ భాస్కరుం డొసంగు బహుళతరారోగ్య మర్చ్యమానుఁడగుచు నధికభక్తి.
అధికఫలదుఁడగును నతఁడు చాతుర్మాస్యఁ బూజ్యమానుఁడగుచు భూజనులకు
కం॥ ఏతత్పంచాయతనము ప్రీతిం బూజ్యంబు గృహికిఁ బేర్మిమెయిం ద
చ్చాతుర్మాస్యం బూజ్యము చేతశ్చింతితముదాన సిద్ధించు వెసఙ్. ౧౦౩౦

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

# మేహ కులాంతక బైరాగి నూనె.

మేహరోగములలో ప్రధానమయినది తెలుపు బట్టంటు, సెగ రోగములకిది ఉత్పత్తిస్థానము ఇది స్త్రీ పురుషులు మితిమీరి సంపర్కము చేయుటచేత మిక్కిలి వేడిచేసి యింద్రియస్థానము వ్రణమై అచటనుండి చీముగా బయల్పడును. అప్పుడొకవిధమగు అంటురోగమేర్పడి దానిచేత చెడ్డనీరు శరీరమందంతయు వ్యాపించ నారంభించును. మూత్రనాళము మూత్రాశయము వ్రణమై యుండుటచేత సవాయి వ్రణము అనియు కంఠము, చెవులు, ముక్కు యీ స్థలములలోను వ్రణము లేర్పడుటచేత గళగండ గండమాలలనియు, శరీరమందంతట ఒకవిధమైన దద్దురులుంగలిగి అవి కఠినముగా నుండుటచేత గ్రంథులనియు, అవి మూలంగుకాయలంతేసి యగుట చేతను, అచ్చటచ్చట నాగ్రంథులపై వ్రణములేర్పడుటచేత సవాయి వ్రణములనియు రక్తము చెడుటచేత, నీరు మున్నగువాటియందు మాధుర్యమేర్పడుటవలన మధుమేహ మనియు; పిదప వాతరోగము జనించి చేతులు, కాళ్లు మున్నగునవి కదల్చుటకును శక్తిలేక పోవుటవలన చచ్చువాతము, పక్షవాతము మున్నగు పేరులతో ఆ వాతరోగము ప్రబలమగుటచే మేహవాతమనియును, నానారోగముల నిట్లు పుట్టించు చున్నది యీ సెగరోగము. దానిని గమనించి చికిత్సలను చేయకపోయినచో తుదకు కుష్ఠువ్యాధిని కలుగజేయుచున్నది.


పై చెప్పిన వ్యాధులలో దేనిచేనైనను కష్టమునొంది యుండువారు మాయొక్క బైరాగి నూనెను పుచ్చుకొందురేని 3 దినములలో స్వస్థతచెందుదురు. ఈ నూనె మహాత్ముడగు నొక బైరాగిచే తెలుపబడినందున దీనికీపేరిడియున్నాము. అనేకులీ నూనెను సేవించి గుణముచెందియున్నారు. దీనిలో రసగంధక పాషాణాదులు చేరలేదు. ఇది వనమూలికలచేతనే తయారుచేయబడినది. దీనికి కఠిన పథ్యములేదు. కొన్నిమందు లు అపథ్యముచేయుటచేత కాళ్లు చేతులు పట్టుకపోవుటకలదు. అట్టి దుర్గుణములీ నూనెకు లేవు. 3 దినములలో స్వస్థతనిచ్చు సూచకములేర్పడునేని రోగులు వారివారి బలమునుబట్టి 7 లేక 14 దినములవరకు సేవించవలయును. అటుల సేవించినచో మరల ఆరోగము తల చూపదు. పగుళ్లు, పట్లు, మేహవ్రణములు, కుష్ఠము, తెలుపు మున్నగాగల రోగములనన్నిటిని నివర్తించుటచేత, మాయొక్క నూనె జగత్ప్రసిద్ధి చెందుచున్నది.

| | |
|---|---|
| 7 రోజుల నూనె | రూ 3-0-0 |
| 14 ,, | రూ 5-0-0 |

జెన్యైన్ వాట్చి కంపెని, మింటు బిల్డింగ్సు, మదరాసు.


## ఫోటో హేండు క్యామిరా.

చవుకయైన ధర! రూ 1-15-0



మిత్రులారా! పైచెప్పిన క్యామిరా లండనులో క్రొత్తగా చేయబడినది దీనితో ఎప్పుడున్ను మంచి పోటోలనుతీయవచ్చును ఈక్యామిరానుకొని అనేకులు ద్రవ్యము సంపాదించుటకు ప్రయత్నించియున్నారు ఫోటో సైజు 3½—2½ క్యామిరాలో చేరిన అన్ని సామానులును పంపబడును కొన్ని దినములవరకే పై చెప్పినధరను ఇవ్వబడును తిరుణము తప్పక తోడనే వ్రాయుడు.

## నాగరిక యువతీమణులు ధరించు కంఠ హారము.



ఇది శుభ్రమైన 18 క్యారట్ల రోల్డుగోల్డు ప్లేటుచే తయారుచేయబడిన (నెక్లెస్ అను) కంఠహారము ఇది అమెరికా దేశమందు చేయబడినది 3 సంవత్సరముల వరకు మచ్చుమాయక క్రొత్తకళతోనుండును అంతవరకును గ్యారంటినిచ్చెదము ఇది శుభ్రమగు రోల్డుగోల్డుచే చేయబడి మంచి యిమిటేషన్ మణులు పొదగబడియున్నవి. దీనిని తయారుచేయువారి శిల్ప సామర్థ్యమును యీపటమందలి హారమును చూచిన తెలియును. వీటిలోనింక ననేకరకములున్నవి. దీనికి పతకము (టీకా) కూడాకలదు. నేత్రానందకరమైనది, అచ్చపు బంగారుచే తయారుచేసినట్లే యుండును. ఏదేశస్థులును దీనిని ఉపయోగించవచ్చును.

దీని వెల రూ 1-8-0

## వత్సరాజ చరిత్రము.

అత్యుత్తమమైన వచన గ్రంథము చదువుటకానందముగా ఉండును. చాలరస వత్తరమైన గ్రంథము. ధర 0-14-0

వాసన్ పుస్తకశాల, 244 టంకశాల వీధి, మదరాసు.